## పాఠశాల విద్యాశాఖ కమీషనరు గారి కార్యావర్తనములు
## ప్రస్తుతం శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు, ఐ.ఏ.ఎస్.

ఆర్.సి.నెం. 242/ఎ & ఐ/2019 తేది : 16.11.2019

విషయం : పాఠశాల విద్యాశాఖ-నవరత్నాలు-జగనన్న అమ్మఒడి కార్యక్రమం-1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లులకు లేదా గుర్తింపు పొందిన సంరక్షకులకు రూ.15,000/- వార్షిక ఆర్థిక సహాయం అందించుట- 2019-20 విద్యాసంవత్సరం నుండి అమలు పరచుట విషయమై సూచనలు.

నిర్దేశములు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ (ప్రోగ్రాం-II) వారి ఉత్తర్వులు నెం. 79, తేది : 4.11.2019

**ఆదేశములు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని గుర్తింపు పొందిన ప్రభుత్వ పాఠశాలల్లోనూ, ఎయిడెడ్ పాఠశాలల్లోనూ, ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లోనూ, జూనియర్ కళాశాలల్లోనూ మరియు అన్ని ప్రభుత్వ శాఖల గురుకుల పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ 1వ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లులు లేదా గుర్తింపు పొందిన సంరక్షకులు వారికి కుల, మత, ప్రాంత, వివక్షత లేకుండా రూ.15,000/- చొప్పున వార్షిక ఆర్థిక సహాయం అందించటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పై నిర్దేశం ద్వారా ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు.

2. పై కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం "జగనన్న అమ్మఒడి" కార్యక్రమంగా ప్రకటించింది. ఈ కార్యక్రమం కింద ద్వారా లబ్ధి పొందగల తల్లులు లేదా గుర్తింపు పొందిన సంరక్షకుల అర్హతలను, వార్షిక ఆర్థిక సహాయం చెల్లింపు విధానాన్ని మరియు పర్యవేక్షణ విధానాన్ని ప్రభుత్వం పై ఉత్తర్వుల ద్వారా నిర్దేశించింది. ఆ మేరకు అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు మరియు విద్యార్థుల హాజరు, చెల్లింపు మొదలైన విధి విధానాలను ఆన్‌లైన్ ద్వారా చేపట్టవలసినదిగా కూడా ఆదేశించింది.

3. ఇందుకు గాను ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులు మరియు గుర్తింపు పొందిన సంరక్షకుల్లో అర్హులైన వారి ఆధార్‌కార్డు వివరాలు, బాంకు అకౌంటు నెంబరు మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్ వివరములు సేకరించవలసి ఉన్నది. ఆ వివరాలతో పాటు ఆయా అర్హత కలిగిన తల్లులు లేదా సంరక్షకుల పిల్లలు కనీసం 75% హాజరు ఉన్నదీ లేనిదీ కూడా పరిశీలించి ధృవీకరించుకోవలసి ఉంది. ఈ వివరాలను గ్రామస్థాయిలో ఏర్పాటైన గ్రామ సచివాలయం ద్వారా, గ్రామస్థులందరికి తెలియచేసి దానిలో ఆ సమాచారంలో ఏవైనా లోటుపాట్లు ఉన్నట్లయితే వాటిని సామాజిక తనిఖీ ద్వారా సరిదిద్దుకోవలసి ఉన్నది.

4. ఈ మొత్తం కార్యక్రమాన్ని ఈ ప్రక్రియ ద్వారా అమలు పరచటం కోసం రాష్ట్ర ప్రభుత్వం నవంబరు 20 నుండి డిసెంబరు 20 వరకు వైఎస్ఆర్ నవశకం పేరిట ఉద్యమస్థాయిలో అమలు జరుపటానికి నిశ్చయించింది. ఈ పథకం కింద అర్హత కలిగిన తల్లుల, సంరక్షకుల వివరాలను సేకరించటానికి, ఆ వివరాలను సామాజిక తనిఖీ ద్వారా ధృవీకరించుకోవటానికి, ఆ విధంగా ధృవీకరించుకున్న తరువాత తిరిగి ఆ సవరణలను ఆన్‌లైన్ ద్వారా చేపట్టి అర్హుల జాబితాలను ప్రకటించటానికి ప్రభుత్వం టైం లైన్‌లను నిర్దేశించింది.



Scanned by CamScanner

5. ప్రభుత్వం నిర్దేశించిన టైం లైన్‌ల ప్రకారం, పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టవలసిన విధి విధానాల గురించి పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి 16.11.2019న రాష్ట్ర, జిల్లా మరియు మండల స్థాయి విద్యాశాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్పష్టమైన ఆదేశాలను జారీ చేయటం జరిగింది.

6. ఆ ఆదేశాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

**పాఠశాల చైల్డ్ ఇన్ఫోను అప్‌డేట్ చేయటం**

7. రాష్ట్రంలో యూ డైస్ కోడ్ కలిగిన పాఠశాలలు 62,434 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో ప్రవేశం పొందిన విద్యార్థుల జాబితాలు ఆన్‌లైన్‌లో చైల్డ్ ఇన్ఫోలో పొందుపరచబడ్డాయి. ఈ వివరాలను ప్రతిపాఠశాల ప్రధానోపాధ్యాయుడు 17.11.2019 నుండి 19.11.2019 మధ్య కాలంలో ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించుకోవలసి ఉంటుంది. ఇందుకు అవసరమైన సూచనలను ఈ ఆదేశాలకు అనుబంధం 1-3 దాకా జతపరచడమైనది. ఆ విధంగా ధృవీకరించుకున్నప్పుడు తన పాఠశాలలో పేర్లు ఉండి మరొక పాఠశాలకు బదిలీ అయిన విద్యార్థులు ఉన్నట్లయితే వారిని తన పాఠశాల సమాచారం నుండి తొలగించి ఆ విద్యార్థులు బదిలీ అయిన పాఠశాలకు పంపించవలసి ఉంటుంది. వేరే పాఠశాల నుండి తన పాఠశాలకు బదిలీ మీద వచ్చిన విద్యార్థుల వివరాలు తన దగ్గర లేనట్లయితే ఆ వివరాలను ఆ విద్యార్థి ఆధార్ నెంబరు ద్వారా సంబంధిత పాఠశాల నుండి సంగ్రహించవలసి ఉంటుంది. ఎక్కువ మంది విద్యార్థులు ఉండే ఉన్నత పాఠశాలల్లో ఈ సమాచార సేకరణకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అందర్నీ ఉపయోగించుకోవలసి ఉంటుంది.

**అప్‌డేటెడ్ చైల్డ్ ఇన్ఫోను ఎపిసిఎఫ్ఎస్ఎస్‌కు ఎపి ఆన్‌లైన్ ద్వారా అందించడం**

8. ఆ విధంగా చైల్డ్ ఇన్ఫోను 19.11.2019 సాయంత్రం 5.00 గంటల్లోగా అప్‌డేట్ చేసిన తరువాత ఆ సమాచారాన్ని రాష్ట్ర స్థాయిలో ఎపి ఆన్‌లైన్ వారు ఎపిసిఎఫ్ఎస్ఎస్‌కు అందిస్తారు.

**ఎపిసిఎఫ్ఎస్ఎస్ వారి ద్వారా తల్లుల లేదా సంరక్షకుల వివరాలను జతపరచటం**

9. ఎపి ఆన్‌లైన్ ద్వారా తమకు అందిన చైల్డ్ ఇన్ఫోను ఎపిసిఎఫ్ఎస్ఎస్ వారు రేషన్ కార్డుల జాబితాతో మరియు ప్రజాసాధికార సర్వే సమాచారంతో సరిపోల్చి విద్యార్థి వారీగా తెల్ల రేషన్‌కార్డులో ఉన్న తల్లుల లేదా సంరక్షకుల వివరాలను సేకరించి ఆ మొత్తం సమాచారాన్ని ఎపిసిఎఫ్ఎస్ఎస్ పోర్టల్ ద్వారా ప్రకటిస్తారు.

10. ఈ కార్యక్రమం 21.11.2019 నాటికి పూర్తి చేసి ఎపిసిఎఫ్ఎస్ఎస్ వారు ప్రతి ప్రధానోపాధ్యాయుడికి 'లాగ్ ఇన్ ఐడి' మరియు 'పాస్‌వర్డ్' అందచేస్తారు.

11. ఎపిసిఎఫ్ఎస్ఎస్ వారు ప్రధానోపాధ్యాయుడికి అందచేసే సమాచారం 3 ప్రొఫార్మాలుగా ఉంటుంది.

ప్రొఫార్మా-1 : తెల్ల రేషను కార్డు వివరాలు కలిగిన తల్లుల మరియు సంరక్షకుల వివరాలతో కూడుకున్న విద్యార్థుల జాబితా.

ప్రొఫార్మా-2 : తెల్ల రేషను కార్డు వివరాలు లేని తల్లుల మరియు సంరక్షకుల వివరాలతో కూడుకున్న విద్యార్థుల జాబితా.



Scanned by CamScanner

ప్రొఫార్మా-3 : ఆధార్ నెంబరు / ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ నెంబరు లేని విద్యార్థుల జాబితాను సేకరించటం కోసం ఒక ఫార్మాటు.

**ఏపిసిఎఫ్ఎస్ఎస్ ద్వారా అందిన వివరాలను గ్రామ సచివాలయానికి అందించడం**

12. ఏపిసిఎఫ్ఎస్ఎస్ ద్వారా తమకు అందిన **మొదటి ఫార్మాట్‌లోని** సమాచారాన్ని (ప్రీ పాపులేటెడ్ డేటా) ప్రధానోపాధ్యాయుడు ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించుకోవాలి. ఏవైనా లోపాలు ఉన్నట్లయితే వాటిని సరిదిద్దుకోవాలి. ఆ తరువాత ఆ జాబితాను సంబంధిత గ్రామ సచివాలయంలోని విద్య, సంక్షేమ సహాయకుని లాగిన్‌కు **24.11.2019** నాటికి పంపవలసి ఉంటుంది.

13. ఏపిసిఎఫ్ఎస్ఎస్ ద్వారా తమకు అందిన **రెండవ ఫార్మాట్** లోని విద్యార్థుల వివరాలను ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించుకోవాలి. ఆ తరువాత ఆ ఫార్మాట్‌ను కూడా సంబంధిత గ్రామ సచివాలయంలోని విద్యా, సంక్షేమ సహాయకుని లాగిన్‌కు **24.11.2019** నాటికి పంపవలసి ఉంటుంది.

14. ఇక **మూడవ ఫార్మాట్‌లో** తన దగ్గర ఉన్న విద్యార్థుల్లో ఆధార్ నెంబరు / ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ నెంబరు లేని విద్యార్థుల వివరాలను నమోదుచేసి సంబంధిత గ్రామ సచివాలయంలోని విద్యా, సంక్షేమ సహాయకుని లాగిన్‌కు **24.11.2019** నాటికి పంపవలసి ఉంటుంది.

**గ్రామ సచివాలయ స్థాయిలో వివరాల సేకరణ మరియు ధృవీకరణ**

15. గ్రామ సచివాలయాల్లోని విద్యా, సంక్షేమ సహాయకుడు తనకు ప్రధానోపాధ్యాయుడి ద్వారా అందిన సమాచారంలో మొదటి ఫార్మాటును ఒక ప్రింటు తీసుకుని గ్రామ సచివాలయం నోటీసు బోర్డులో 25.11.2019 నాటికి ప్రకటించాలి. ఆ ప్రకటన పైన గ్రామస్థులకు ఏదైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటిని తెలియచేసుకోవడం కోసం మూడు రోజుల గడువు ఇవ్వాలి.

16. విద్యా, సంక్షేమ సహాయకుడు ప్రధానోపాధ్యాయుడి ద్వారా తనకందిన 2వ మరియు 3వ ఫార్మాట్లను సంబంధిత గ్రామ వాలంటీర్లకు అందచేయాలి. వారి ద్వారా ఆ సమాచారాన్ని ఆయా కుటుంబాలకు వివరించి తద్వారా ఆ సమాచారంలో లేని వివరాలు అనగా తల్లుల పేర్లు, తెల్ల రేషను కార్డు వివరాలు, ఆధార్ నెంబరు, బ్యాంకు అకౌంటు నెంబరు, ఐఎఫ్ఎస్‌సి కోడు నెంబరు మొదలైన వివరాలను సేకరించాలి. ఆ సమాచారంలో తెల్ల రేషను కార్డు లేని కుటుంబాల విషయంలో వారు నిరుపేద / అర్హత కలిగిన కుటుంబాలకు చెందిన వారు అవునో కాదో ఆరంచెల పరిశీలన (సిక్స్‌స్టెప్ వాలిడేషన్) ద్వారా ధృవీకరించుకోవాలి.

17. మూడవ ఫార్మాట్‌లో ఆధార్ నెంబరు లేని విద్యార్థుల విషయంలో కూడా తగు సమాచారాన్ని తప్పనిసరిగా సేకరించాలి.

18. ఈ విధమైన సమాచార సేకరణ గ్రామ వాలంటీర్ల ద్వారా **25.11.2019** నుండి **1.12.2019** దాకా చేపట్టవలసి ఉంటుంది.

19. ఆ విధంగా గ్రామ వాలంటీర్లు సేకరించిన సమాచారాన్ని అనగా ఆ 'హార్డ్ కాపీ'లను సంబంధిత విద్యా, సంక్షేమ సహాయకుడు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయునికి నేరుగా అందచేయాలి.

20. గ్రామ వాలంటీర్లు సేకరించిన సమాచారం స్థానిక పాఠశాలకు సంబంధించినది అయినప్పుడు ఆ సమాచారం నేరుగా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందచేయాలి. ఆ సమాచారం స్థానికంగా లేని పాఠశాలలకు



Scanned by CamScanner

సంబంధించినది అయితే ఆ హార్డ్ కాపీల సమాచారాన్ని సంబంధిత క్లస్టర్ రిసోర్సుపర్సన్లకి అందచేయాలి. ఇందుకు గాను జిల్లా విద్యాశాఖాధికారి క్లస్టర్ రిసోర్సుపర్సన్‌లను, గ్రామ సచివాలయాలను జతపరుస్తూ మాప్ చేయాలి.

21. క్లస్టర్ రిసోర్సుపర్సన్ తనకు అందిన సమాచారం మండల పరిధిలోని పాఠశాలలకు సంబంధించినది అయినట్లయితే సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందచేయాలి. ఇతర మండలాలకు చెందిన సమాచారం అయినట్లయితే స్థానిక మండల విద్యాశాఖాధికారికి అందచేయాలి.

**సేకరించిన సమాచారం ప్రకారం చైల్డ్ ఇన్ఫోను అప్‌డేట్ చేయడం**

22. గ్రామ సచివాలయం నుండి లేదా సిఆర్‌పి నుండి తనకు అందిన సమాచార హార్డ్ కాపీలను బట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎపిసిఎఫ్ఎస్ఎస్ పోర్టల్‌లో సమాచారాన్ని అప్‌డేట్ చేయవలసి ఉంటుంది.

23. గ్రామ సచివాలయం నుండి సిఆర్‌పి ద్వారా ఇతర మండలాల్లోని పాఠశాలలకు సంబంధించిన సమాచారం ప్రకారం మండల విద్యాశాఖాధికారి దూర ప్రాంత పాఠశాలల వివరాలను తన స్థాయిలో అప్‌డేట్ చేయవలసి ఉంటుంది.

24. ఆ విధంగా స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు మరియు మండల విద్యాశాఖాధికారులు తమకు అందిన సమాచారాన్ని **5.12.2019** నాటికి పూర్తిగా అప్‌డేట్ చేయవలసి ఉంటుంది.

**విద్యార్థుల హాజరు నమోదు**

25. ముసాయిదా జాబితాను సిద్ధం చేసేటప్పుడు ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులు పాఠశాల పున:ప్రారంభం/ విద్యార్థి పాఠశాలలో చేరిన తేదీ నుండి **30.11.2019** దాకా పాఠశాల పనిదినాల్లో 75% హాజరు అయి ఉన్నదీ లేనిదీ పరిశీలించుకోవాలి.

26. 75% హాజరు లెక్క కట్టేటప్పుడు వీలైనంత విద్యార్థి పక్షంగా ఉండాలి.

27. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు (సిడబ్ల్యుఎస్ఎన్) విషయంలో 75% హాజరును పరిశీలించనవసరం లేదు.

**అర్హులైన తల్లుల లేదా సంరక్షకుల ముసాయిదా జాబితా సిద్ధం చేయటం**

28. ఆ విధంగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ అయిన సమాచారం ప్రకారం మరియు విద్యార్థుల హాజరు ప్రకారం అర్హులైన తల్లుల మరియు సంరక్షకుల వివరాలను పరిశీలించి సంబంధిత ప్రధానోపాధ్యాయుడు ముసాయిదా జాబితాను **8.12.2019** నాటికి రూపొందించి సంబంధిత గ్రామ సచివాలయంలోని విద్యా, సంక్షేమ సహాయకుని లాగిన్‌కు పంపించాలి.

**ముసాయిదా జాబితా ప్రకటించటం**

29. తమకు అందిన ముసాయిదా జాబితాను గ్రామ సచివాలయంలో విద్యా, సంక్షేమ సహాయకుడు గ్రామ స్థాయిలో **9.12.2019** నాడు ప్రకటించవలసి ఉంటుంది.

**అభ్యంతరాల స్వీకరణ**

30. తాము ప్రకటించిన సమాచారం పైన గ్రామస్థులు లేదా లబ్ధిపొందనున్న వారు అభ్యంతరాలు ఏవైనా వ్యక్తం చేయటానికి 3 రోజుల సమయం **11.12.2019** నుండి **13.12.2019** దాకా ఇవ్వవలసి ఉంటుంది.



Scanned by CamScanner

గ్రామసభ ఆమోదం

31. ఆ విధంగా ప్రకటించిన ముసాయిదా జాబితాను **15.12.2019** నుండి **18.12.2019** లోగా గ్రామసభ ముందు పెట్టి వారి ఆమోదం పొందవలసి ఉంటుంది.

**ఆమోదించబడ్డ జాబితాలను ప్రధానోపాధ్యాయులకు, పై అధికారులకు అందచేయటం**

32. అమోదించబడ్డ జాబితాలను గ్రామ సచివాలయ సహాయకుడు సంబంధిత ప్రధానోపాధ్యాయునికి **20.12.2019** నాటికి అందచేయవలసి ఉంటుంది.

33. సంబంధిత ప్రధానోపాధ్యాయుడు ఆ జాబితాలను సంబంధిత మండల విద్యాశాఖాధికారి వారి ద్వారా జిల్లా విద్యాశాఖాధికారికి **23.12.2019** లోగా అందచేయాలి.

34. జిల్లా విద్యాశాఖాధికారి ఆ జాబితాలను **24.12.2019** నాటికి జిల్లా కలెక్టరు వారి ఆమోదానికి సమర్పించవలసి ఉంటుంది.

మరికొన్ని జాగ్రత్తలు

35. తల్లుల మరియు సంరక్షకుల ఆధార్‌కార్డు వివరాలను వారి అనుమతితో మాత్రమే సేకరించి నమోదు చేయాలి.

36. తల్లి లేని పక్షంలో తండ్రి లేదా గుర్తింపు పొందిన సంరక్షకుడి వివరాలను సేకరించాలి.

37. అనాధ బాలబాలికల విషయంలో తీసుకొనవలసిన చర్యల గురించి ప్రత్యేకంగా తెలియచేయబడుతుంది.

38. ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలకు సంబంధించిన సమాచారాన్ని అప్‌డేట్ చేసేటప్పుడు పేరెంట్స్ కమిటీని తప్పకుండా సంప్రదించాలి.

గ్రామసచివాలయ అధికారులకు శిక్షణ

39. జగనన్న అమ్మఒడి పథకంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక గురించి, జాబితాల రూపకల్పన గురించి పైన నిర్దేశించిన విధి విధానాలను గ్రామ సచివాలయ సహాయకులకు వివరించడానికి శిక్షణ చేపట్టాలి. ఇందుకు గాను క్లస్టర్ రిసోర్సుపర్సన్‌ల మరియు మండల విద్యాశాఖాధికారుల సేవలను వినియోగించుకోవాలి. ఆ శిక్షణ జిల్లా కలెక్టరు వారి అనుమతితో వారి ఆదేశాల ప్రకారం చేపట్టాలి.

అమ్మఒడి సహాయ కేంద్రం ఏర్పాటు

40. పైన నిర్దేశించిన విధి విధానాల ప్రకారం చర్యలు సక్రమంగా చేపడుతున్నదీ లేనిదీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించటం కోసం మరియు ఈ ప్రక్రియలో ఎప్పటికప్పుడు తలెత్తే సందేహాలను సత్వరమే నివృత్తి చేయడం కోసం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో 24×7 ప్రాతిపదికన సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఈ సహాయ కేంద్రం బాధ్యతలను మోడల్ స్కూల్స్ అసిస్టెంట్ డైరెక్టర్ / ఎండిఎం అసిస్టెంట్ డైరెక్టర్ / ఆర్ఎంఎస్ఎ డిపైఈఓ / ఎఎంఓకు అప్పగించాలి. ప్రతి జిల్లాలో ఉన్న 'ఐటి సెల్' సేవలను సాంకేతిక సహాయం కోసం వినియోగించుకోవాలి. మండల స్థాయిలో ఎంఐఎస్ కో–ఆర్డినేటర్‌కు ఈ బాధ్యతను పూర్తిస్థాయిలో అప్పగించాలి.



Scanned by CamScanner

వీరు కాక, మరే ఇతర అధికారులైనా ఈ బాధ్యతలు నిర్వహించడానికి తగిన వారిగా భావించినట్లయితే వారికి కూడా అప్పగించవచ్చు.

**రాష్ట్ర స్థాయి పర్యవేక్షకులు**

41. ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సక్రమంగా అమలు జరగటానికి తగిన చర్యలు తీసుకోవడం కోసం జిల్లాకు ఒకరు చొప్పున రాష్ట్ర స్థాయి అధికారులను పరిశీలకులుగా నియమించటం జరిగింది. వారి వివరాలు అనుబంధం-4లో జతపరచటమైనది.

**రాష్ట్ర స్థాయి బాధ్యతలు**

42. రాష్ట్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయటానికి కమీషనరు పాఠశాల విద్యాశాఖకు తగిన సహాయ సహకారాలు అందించడం కోసం శ్రీ ఎ. సుబ్బారెడ్డి, సంయుక్త సంచాలకులు పాఠశాల విద్యాశాఖ వారిని ప్రత్యేక అధికారిగా నియమించటమైనది.

43. రాష్ట్రంలోని అందరు జిల్లా విద్యాశాఖాధికారులు మరియు సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్లు, డివిజనల్, మండల విద్యాశాఖాధికార్లు, క్లస్టర్ రిసోర్సు పర్సన్‌లు మరియు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర స్థాయి పరిశీలకులు పూర్తి శ్రద్ధతో పై విధి విధానాలను అత్యంత జాగరూకతతో అమలుచేయవలసినదిగా ఇందుమూలంగా ఆదేశించడమైనది.

చిన వీరభద్రుడు
కమీషనర్, పాఠశాల విద్య (పూ.అ.బా)
16/11

ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎపిసిఎఫ్ఎస్ఎస్, ఇబ్రహీంపట్నం వారికి
ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఎపి ఆన్‌లైన్ వారికి
శ్రీ సుబ్బారెడ్డి, సంయుక్త సంచాలకులు, పాఠశాల విద్య, ఇబ్రహీంపట్నం వారికి
రాష్ట్రంలోని జిల్లా విద్యాశాఖాధికారులందరికీ
రాష్ట్రంలోని అందరు అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్లకు
రాష్ట్ర స్థాయి పరిశీలకులకు

ఈ ఉత్తర్వుల ప్రతిని ఈ కింది వారికి సమర్పించడమైనది

గౌరవనీయ ముఖ్యమంత్రి గారి కార్యాలయంలోని అడిషనల్ చీఫ్ సెక్రటరి గారికి
పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, వెలగపూడి, అమరావతి
స్పెషల్ కమీషనరు, గ్రామ/వార్డు వాలంటీర్లు మరియు గ్రామ/వార్డు సచివాలయ శాఖ, కుంచనపల్లి గుంటూరు వారికి
రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు అందరికీ
గౌరవ విద్యాశాఖామాత్యుల కార్యాలయంలోని ఆఫీసర్ స్పెషల్ డ్యూటీ వారికి

Scanned by CamScanner

# Form 1 ( ANNEXURE 1)

**FORM 1**

**STUDENT DETAILS WITH PRE POPULATED DATA**

District : Mandal: Village : School : DISE Code:

| S.No | Ration Card No. | Family Members | | | | | Account Details | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Student Aadhar No. | Student Name | Class | Mother Name | Mother Aadhar Number | Bank A/c No. | IFSC Code |
| 1 | TEST 1 | ______/___ ___/______ | | | | | | |
| 2 | TEST 2 | ______/___ ___/______ | | | | | | |
| 3 | TEST 3 | ______/___ ___/______ | | | | | | |
| 4 | TEST 4 | ______/___ ___/______ | | | | | | |



Scanned by CamScanner

# Form 2 ( ANNEXURE-2)

**FORM 2.a**

**STUDENT DETAILS WITH PRE POPULATED DATA WHERE MOTHER DETAILS & RATION CARD DETAILS NOT AVAILBLE**

District : Mandal: Village : School : DISE Code:

| S.No | Ration Card No. | Family Members | | | | | Account Details | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | Student Aadhar No. | Student Name | Class | Mother Name | Mother Aadhar Number | Bank A/c No. | IFSC Code |
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |



Scanned by CamScanner

# Form 3 ( ANNEXURE-3)

FORM 2.b

STUDENT DETAILS WITHOUT AADHAR /AADHAR ENROLMENT NUMBER

District : Mandal: Village : School :

DISE Code:

| S.No | Ration Card No. | Family Members | | | | Account Details | |
|---|---|---|---|---|---|---|---|
| | | Student Name | Class | Mother Name | Mother Aadhar Number | Bank A/c No. | IFSC Code |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |



Scanned by CamScanner

# అనుబంధం-4

జగనన్న అమ్మఒడి కార్యక్రమం అమలు పర్యవేక్షణకు జిల్లా వారీగా నియమించిన రాష్ట్ర స్థాయి పరిశీలకులు

| క్ర.సంఖ్య. | జిల్లా పేరు | అధికారి పేరు & మొబైల్ నెం. | హోదా |
|---|---|---|---|
| 1 | శ్రీకాకుళం | శ్రీమతి మేరీ చంద్రిక<br>83742 87769 | డిప్యూటీ డైరెక్టర్, సమగ్రశిక్ష<br>ఆంధ్రప్రదేశ్ |
| 2 | విజయనగరం | శ్రీమతి ఎన్. గీత<br>96184 37456 | డిప్యూటీ డైరెక్టర్, కమీషనర్<br>పాఠశాల విద్య కార్యాలయం |
| 3 | విశాఖపట్నం | శ్రీ కె. నాగేశ్వరరావు<br>79933 57578 | ప్రాంతీయ విద్యా సంచాలకులు<br>విశాఖపట్నం |
| 4 | తూర్పు గోదావరి | శ్రీ ఆర్. నరసింహారావు<br>98499 09150 | ప్రాంతీయ విద్యా సంచాలకులు<br>కాకినాడ |
| 5 | పశ్చిమ గోదావరి | శ్రీ నాగభూషణ శర్మ<br>98665 59725 | జాయింట్ సెక్రటరీ<br>ఎపిఆర్ఐఇఎస్, ఆంధ్రప్రదేశ్ |
| 6 | కృష్ణా | శ్రీ వి.ఎన్. మస్తానయ్య<br>98499 09188 | డైరెక్టర్, సమగ్రశిక్ష<br>ఆంధ్రప్రదేశ్ |
| 7 | గుంటూరు | శ్రీ ఎం. రామలింగం<br>90000 03376 | డైరెక్టర్, జవహర్ బాలభవన్<br>ఆంధ్రప్రదేశ్ |
| 8 | ప్రకాశం | శ్రీ ఎం.ఆర్. ప్రసన్న కుమార్<br>97013 45235 | జాయింట్ డైరెక్టర్<br>మోడల్ స్కూల్స్, ఆంధ్రప్రదేశ్ |
| 9 | పొట్టిశ్రీరాములు నెల్లూరు | శ్రీమతి పి. విజయలక్ష్మి<br>81255 75581 | జాయింట్ సెక్రటరీ<br>కెజిబివి, సమగ్రశిక్ష, ఆంధ్రప్రదేశ్ |
| 10 | చిత్తూరు | శ్రీ డి.వి. సుప్రకాశ్<br>99899 31777 | డిప్యూటీ డైరెక్టర్, కమీషనర్<br>పాఠశాల విద్య కార్యాలయం |
| 11 | వై.ఎస్.ఆర్. కడప | శ్రీ ఎం.వి. కృష్ణారెడ్డి<br>98499 09149 | ప్రాంతీయ విద్యాసంచాలకులు<br>కడప |
| 12 | అనంతపురం | శ్రీ హెచ్. వెంకట సుబ్బయ్య<br>94401 66037 | డిప్యూటీ డైరెక్టర్<br>సమగ్రశిక్ష, ఆంధ్రప్రదేశ్ |
| 13 | కర్నూలు | శ్రీ జి. విశ్వనాథప్ప<br>94482 39716 | డైరెక్టర్, సీమాట్<br>సమగ్రశిక్ష, ఆంధ్రప్రదేశ్ |

Scanned by CamScanner